శనివారం
09-07-2022
www.janavhinitv.com
జనవాహిని
ప్రతిక్షణం ప్రజలపక్షం
జనరల్ న్యూస్ GENERAL NEWS

## అర్హులైన వారికి ప్రభుత్వ పథకాలు





- ఆగస్టు 26న కోటి మొక్కలు నాటే కార్యక్రమం
- వికారాబాద్ జిల్లా కలెక్టర్ నారాయణ రెడ్డి

వికారాబాద్ జిల్లా ప్రతినిధి (ఆగస్టు 18 జనవాహిని న్యూస్) :- అర్హులైన వారికి ప్రభుత్వ పథకాలు అందేలా సత్వర చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ సి.నారాయణ రెడ్డి అన్నారు.శుక్రవారం హైదరాబాద్ నుండి రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి రాష్ట్ర స్థాయి ఉన్నత అధికారులతో కలిసి తెలంగాణకు హరితహారం,గృహలక్ష్మి,ఇంటి పట్టాల పంపిణీ,జీఓ59,నోటరి భూముల క్రమబద్ధీకరణ,బీసి,మైనారిటీలకు లక్ష ఆర్థిక సహాయం,గొర్రెల పంపిణీ,కారుణ్య నియామకాలు వంటి పలు అంశాల పై జిల్లా కలెక్టర్లతో వీడియో సమావేశం నిర్వహించి సమీక్షించారు.ఈ వీడియో సమావేశంలో జిల్లా కలెక్టర్ సి.నారాయణ రెడ్డి కలెక్టర్ కార్యాలయంలోని వీడియో సమావేశ మందిరం నుండి పాల్గొన్నారు.వీడియో కాన్ఫరెన్స్ అనంతరం జిల్లా కలెక్టర్ నారాయణరెడ్డి సంబంధిత అధికారులతో సమీక్షిస్తూ,స్వాతంత్ర్య దినోత్సవ వజ్రోత్సవ వేడుకల ముగింపు సందర్భంగా రాష్ట్ర వ్యాప్తంగా ఆగస్టు 26న కోటి మొక్కలు నాటేందుకు ప్రభుత్వం నిర్ణయించిందని, మన జిల్లాకు కేటాయించిన లక్ష్యం ప్రకారం మొక్కలు నాటేందుకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలని అన్నారు.తెలంగాణకు హరితహారం లక్ష్యాలను కూడా పూర్తి చేయాలని సూచించారు.జిల్లాలో గొర్రెల యూనిట్ల గ్రౌండింగ్ జరిగేలా అధికారులు చర్యలు తీసుకోవాలని,గొర్రెల కొనుగోలు,లబ్ధిదారులకు పంపిణీ,గొర్రెలకు బీమా సౌకర్యం కల్పన,తదితర అంశాలు పకడ్బందీగా జరగాలని కలెక్టర్ తెలిపారు.బీసి కులవృత్తుల ఆర్థిక సహాయం సంబంధించి వివరాలు ఆన్ లైన్ లో నమోదు చేయాలని కలెక్టర్ పేర్కొన్నారు.మైనారిటీలకు ఆర్థిక సహాయం సంబంధించి మన జిల్లాకు కేటాయించిన లక్ష్యం ప్రకారం లబ్ధిదారుల ఎంపిక చేసి సహాయం అందించాలని కలెక్టర్ సూచించారు.జూనియర్ పంచాయతీ కార్యదర్శుల రెగ్యులరైజేషన్ ప్రక్రియ సంబంధించి జిల్లా కమిటి స్క్రూటినీ పూర్తి చేసి జూనియర్ పంచాయతీ కార్యదర్శుల రెగ్యులరైజేషన్ పత్రాలు పంపిణీ త్వరగా పూర్తి చేయాలని అన్నారు.జిల్లాలో ప్రభుత్వ కారుణ్య నియామకాల భర్తీ ప్రక్రియ పూర్తి చేసి,నియామక పత్రాలు రెండు రోజుల్లో అందించాలని అన్నారు.గృహలక్ష్మి పథకం క్రింద వచ్చిన దరఖాస్తుల క్షేత్రస్థాయి ధృవీకరణ నిర్దేశిత సమయంలో పూర్తి చేయాలని ప్రభుత్వ మార్గదర్శకాల ప్రకారం అర్హులను ఎంపిక చేసి లబ్దిదారుల జాబితా తయారు చేసి ఆమోదం తీసుకొని మంజూరు చేయాలని కలెక్టర్ తెలిపారు.సోషల్ వెల్ఫేర్ పరిధిలో ఇంటి పట్టాల పంపిణీ ప్రక్రియ త్వరితగతిన పూర్తి చేయాలని సూచించారు.ఈ వీడియో సమావేశంలో జిల్లా జిల్లా అదనపు కలెక్టర్ లింగ్యా నాయక్, డిఆర్డిఓ కృష్ణన్,డీఎఫ్ఓ జ్ఞానేశ్వర్,వ్యవసాయ శాఖ అధికారి గోపాల్,బీసీ సంక్షేమ శాఖ అధికారి ఉపేందర్,జిల్లా మైనారిటీ సంక్షేమ శాఖ అధికారి సుధారాణి,జిల్లా పశు సంవర్ధక శాఖ,జిల్లా పంచాయతీరాజ్ శాఖ సహాయ అధికారులు తదితరులుపాల్గొన్నారు.



# బైక్ ర్యాలీ లో పాల్గొన్న జేస్సార్

## ఫిర్ ఏక్ బార్ మోదీ సర్కారు... తెలంగాణ మే బీజేపీ సర్కార్...





హుస్నాబాద్ జనవహిణి స్టాఫ్ రిపోర్టర్ చిట్యాల భానుబాబు :- బీజేపీ ఎమ్మెల్యే ప్రవాస్ యోజన కార్యక్రమంలో భాగంగా హుస్నాబాద్ పట్టణంలో బైక్ ర్యాలీ నిర్వహించడం జరిగింది.ఈ బైక్ ర్యాలీకి ముఖ్య అతిథిగా బీజేపీ ఎమ్మెల్యే శశాంక్ త్రివేది హాజరై, మొదట విలేకరుల సమావేశం నిర్వహించి, మాట్లాడుతూ బీఆర్ఎస్ రాష్ట్ర ప్రభుత్వ వైఖరిని, వాళ్ళు చేస్తున్న అరాచకాలను, అవినీతి కుంభకోణాలను ఎండగట్టారు. 2014 ఎన్నికల్లో రాష్ట్ర ముఖ్యమంత్రి కేసిఆర్ గౌరవెల్లి ప్రాజెక్టు దగ్గర కుర్చీ ఎసుకొని కూర్చుని, పూర్తి చేస్తామన్న, కేసిఆర్, 10 ఏండ్లు ఐనా నేటికీ పూర్తి కాకపోవడం స్థానిక ఎమ్మెల్యే సతీష్ బాబు వైఫల్యమని విమర్శించారు. బీజేపీ, బీఆర్ఎస్ ఒక్కటే అని తప్పుడు ప్రచారం చేయడాన్ని తీవ్రంగా ఖండించారు. దేశంలో అవినీతికి మారుపేరు కాంగ్రెస్ అని, గతంలో కాంగ్రెస్, బీఆర్ఎస్ ఒక్కటిగా ఉంటూ, ఎన్నో సార్లు కాంగ్రెస్ పార్టీకి మద్దతుగా ఉంటూ, బీఆర్ఎస్ పార్టీ ఉంది. అపద మొక్కల వలే, కేసిఆర్ వైఖరి ఉందని, ఎన్నికల వచ్చినప్పుడే సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టి, దళితులకు దళిత బంధు, బీసీలకు బీసీ బంధు, గిరిజనులకు గిరిజన బంధు, మైనారిటీలకు మైనారిటీ బంధు అని మోసపూరిత వాగ్దానాలు చేసి, అన్ని బంధులను బంద్ చేసి, తన కుటుంబ సభ్యులకు కొత్త బంధులు ప్రవేశపెట్టి, పేద ప్రజల నోట్ల మట్టికోడుతున్నారని విమర్శించారు. కవిత లిక్కర్ స్కాం గురించి విలేకరుల అడిగిన ప్రశ్నకు దేశంలో ఏ ఒక్క వ్యక్తి అవినీతికి పాల్పడిన ఎవరినీ కూడా మోదీ ప్రభుత్వం విడిచి పెట్టదని, కవిత కూడా జైలులో పెట్టడం ఖాయమని, కవిత పాత్ర లిక్కర్ మాఫియాలో ఉంది కాబట్టే ఈడీ విచారణ చేసిందని, త్వరలో కవితను జైలుకు పంపుతామని చెప్పారు. వచ్చే ఎన్నికల్లో భారతీయ జనతా పార్టీ ప్రభుత్వం హుస్నాబాద్ నియోజకవర్గంతో పాటు , రాష్ట్రంలో కాషాయ జెండా ఎగరవేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు జన్నపురెడ్డి సురేందర్ రెడ్డి,బొమ్మ శ్రీరాం రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ లక్కిరెడ్డి తిరుమల, జిల్లా ఉపాధ్యక్షులు నాగిరెడ్డి విజయ పాల్ రెడ్డి, కార్యదర్శి మాచర్ల కుమారస్వామి,అసెంబ్లీ కన్వీనర్ గుర్రాల లక్ష్మారెడ్డి, కో కన్వీనర్ వేణు గోపాల్ రావు, బీజేపీ హుస్నాబాద్ పట్టణ అధ్యక్షుడు బత్తుల శంకర్ బాబు, రూరల్ అధ్యక్షుడు చెక్కబండి విద్యాసాగర్ రెడ్డి, అక్కన్నపేట మండల అధ్యక్షులు గోల్లపల్లి వీరాచారి, భీమదేవరపెల్లి మండల అధ్యక్షులు పైడిపల్లి పృథ్వీరాజ్, సైదాపూర్ మండల అధ్యక్షులు కందుల శ్రీనివాస్ రెడ్డి, కోహెడ మండల అధ్యక్షులు ఖమ్మం వెంకటేశం ,చిగురుమామిడి మండల అధ్యక్షులు దుడ్డెల లక్ష్మీ నారాయణ,ఎల్కతుర్తి మండల అధ్యక్షులు కుడితాడి చిరంజీవి,హుస్నాబాద్ నియోజకవర్గం నుండి భారీ ఎత్తున బీజేపీ నాయకులు కార్యకర్తలు తదితరులుపాల్గొన్నారు.



# జక్కని సేవ ట్రస్ట్ ఆధ్వర్యంలో మెగా వైద్య శిబిరం.



- ప్రజా సేవయే పరమావధిగా ముందుకు సాగుతం.
- ట్రస్ట్ చైర్మన్ జక్కని సంజయ్ కుమార్.

(శంకరపట్నం జనవహిణి ప్రతినిధి) :- ప్రజా సేవయే పరమావధిగా ముందుకు సాగుతామని, ఎక్కడ ఎలాంటి సమస్య ఉన్న తప్పక పరిష్కారం కోసం నిరంతరం పని చేస్తామని, ప్రజలను కంటికి రెప్పల కాపాడుకునే బాధ్యత మదేనని జక్కని సేవ ట్రస్ట్ చైర్మన్ జక్కని సంజయ్ కుమార్ అన్నారు.ట్రస్ట్ ఆధ్వర్యంలో శంకరపట్నం మండలం, కన్నాపూర్ గ్రామంలో మెగా వైద్య శిబిరం ఏర్పాటు చేశారు, ఈ సందర్భంగా గ్రామస్థులకు కరీంనగర్ పట్టణానికి చెందిన ప్రముఖ వైద్యులు డా. ఛాట్ల శ్రీధర్ గారు ఉచితంగా పరీక్షలు చేసి, మందులు పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో ట్రస్ట్ ప్రతినిధులు జీడి వెంకటేష్, కాశి భార్గవ్, బియస్పి జిల్లా మహిళా కన్వీనర్ మిడిదొడ్డి స్వప్న, బియస్పి మండల అధ్యక్షులు దేవునురి భాస్కర్, ప్రధాన కార్యదర్శి ఎదురుగట్ల సంపత్, దాసరపు మహేందర్, శనిగరపు కరుణ,యాట అంజి, అరుణ్, రోహిత్ హస్పత్రి ప్రతినిధులు గూడూరి సంపత్ తదితరులుపాల్గొన్నారు.

# చంద్రబాబు అక్రమ అరెస్టు నిరసనగా నిడదవోలు తెలుగుదేశం పార్టీ బంద్




తూర్పుగోదావరి జిల్లా నిడదవోలు జనవాహిణి :- 40 సంవత్సరాల సుదీర్ఘ రాజకీయ చరిత్ర కలిగిన నారా చంద్రబాబునాయుడి అక్రమ అరెస్టు, పార్టీ శ్రేణులపై జరిగిన దమనకాండ, జగన్ రెడ్డి కక్షపూరిత రాజకీయాలకు నిరసనగా తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో 11.09.2023 న ఆంధ్రప్రదేశ్ రాష్ట్రవ్యాప్తంగా బంద్ చేపట్టాలని నిర్ణయించడం జరిగింది. ప్రజాస్వామ్య రక్షణ కోసం జరిగే ఈ కార్యక్రమంలో నిడదవోలు నియోజక వర్గ ప్రజలు, ప్రజా సంఘాలు, వర్తక సంఘాలు,ప్రజాస్వామ్యవాదులందరూ స్వచ్ఛందంగా పాల్గొనాల్సిందిగా విజ్ఞప్తి చేస్తున్నాం. నిడదవోలు నియోజకవర్గం లో తెలుగు దేశం పార్టీ నాయకులు , కార్యకర్తలు మరియు అభిమానులు శాంతియుతంగా బంద్ జరిపించాలని కోరుచున్నాను.

# బీఆర్ఎస్ పార్టీ నాయకులు కొత్త శ్రీనివాస్ రెడ్డిని పరామర్శించిన గవ్వ వంశీధర్ రెడ్డి.



హుస్నాబాద్ జనవహిణి స్టాఫ్ రిపోర్టర్ చిట్యాల భానుబాబు :- హుస్నాబాద్ నియోజకవర్గం చిగురుమామిడి మండల ప్రజా పరిషత్ అధ్యక్షురాలు కొత్త వినీత భర్త భారత రాష్ట్ర సమితి నాయకులు కొత్త శ్రీనివాస్ రెడ్డి ప్రమాదవశాత్తు కాలు జారీ బలమైన గాయంతో హాస్పిటల్ లో చికిత్స పొంది ఇంటి వద్ద విశ్రాంతి తీసుకుంటున్న వారిని కరీంనగర్ జిల్లా కేంద్రంలో వారి నివాసంలో అల్ ఇండియా పార్వర్డ్ బ్లాక్ పార్టీ రాష్ట్ర కమిటి సభ్యులుగవ్వ వంశీధర్ రెడ్డి పరామర్శించారు.అనంతరం వారి ఆరోగ్య పరిస్థితి అడిగి తెలుసుకున్నారు. శ్రీనివాస్ రెడ్డి ఆరోగ్యం త్వరగా కోలుకుని తిరిగి ప్రజాక్షేత్రంలోకి రావాలనిఆకాంక్షించారు.

# యువగర్జనకు తరలి వెళ్లిన మక్త యువ నాయకులు కార్యకర్తలు





(శంకరపట్నం జనవహిణి ప్రతినిధి) :- శంకరపట్నం మండలం మక్త గ్రామనికి చెందినా యువ నాయకులు కార్యకర్తలు,మండల కేంద్రములోని జరిగిన యువ గర్జన కార్యక్రమంకి బారి సంఖ్యలో పాల్గొన్నారు.ఈ సందర్భంగా నాయకులు మరియు మక్త గ్రామ సర్పంచ్ నెలవేణి సుష్మమహేష్. ఎదురుగట్ల శ్రీనివాస్ మాట్లాడుతూ మానకొండరూ నియోజకవర్గంకి ముచ్చటగా మూడోసారి మన ప్రియతమ నాయకులు,రసమయి బాలకిషన్ గెలుపొందాలని మరియు మంత్రి పదవి రావాలని ఆకాంక్షించు కోరుకుంటున్నారు.ఈ సందర్భంగా మాక్త గ్రామ సర్పంచ్, మాట్లాడుతూ గ్రామాలు అభివృద్ధి చెందాలంటే ఉద్యమ నేత గౌరవ ముఖ్యమంత్రి కేసీఆర్ మరొకసారి విజయం సాధించి అధికారంలోకి రావాలని,అలాగే మానకొండూరు నియోజకవర్గం పలు రంగాల్లో మరియు గ్రామాలను అభివృద్ధి దిశగా సాగాలంటే మన ప్రియతమ నాయకుడు రాష్ట్ర సంస్కృత సారది చైర్మన్ రసమయి బాలకిషన్ గెలుపుకు కృషి చేస్తామని పేర్కొన్నారు. ఈ యొక్క కార్యక్రమంలో మక్త యువ నాయకులు,పంచ కోటి రమణాచారి,కల్వల సురేష్,దొంతుల వెంకటేష్,మాతాజీ నవీన్,నెలవేణి పరుశరాములు,ఎలకపల్లి రాజకుమార్,పంచకోటి విక్రమ్ దొంతుల అజయ్ గాజుల రాజు పుల్లూరి వెంకటేష్,రాజయ్య తదితరులుపాల్గొన్నారు.

